

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం, 24 జూన్ 2025

8 పేజీలు


## సుపరిపాలన - తొలి అడుగులో

# జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, నాయకులు





**విజయవాడ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఆద్వర్యంలో సోమవారం సచివాలయ వెనుక ప్రాంతంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు వార్షికోత్సవ కార్యక్రమంలో ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య చంటి,ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్జీ రెడ్డి అప్పల నాయుడు,జెడ్‌పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్,పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖరం పాల్గొన్నారు.

ఈసందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాదిలో అమలు చేసిన సంక్షేమపథకాలు, కార్యక్రమాలు భవిష్యత్ కార్యాచరణపైసిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారన్నారు .ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వ సహాయ సహకారాలతో ఏలూరులో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈడ చైర్మన్ పెద్దిబోయిన శివ ప్రసాద్ యాదవ్,రాష్ట్ర మాలల కార్పోరేషన్ డైరెక్టర్ దాసరిఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన - తొలి అడుగులో

## ప.గో.జిల్లా నాయకులు,అధికారులు



**విజయవాడ/భీమవరం,మేజర్‌న్యూస్:** విజయవాడ వేదికగా సోమవారం రాష్ట్రప్రభుత్వం నిర్వహించినసుపరిపాలనలోతొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన

# వాగ్దానాలు అమలు చేయాలి

**వైసిపి యువత పోరు : జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత**






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నిరుద్యోగభృతి,ఫీజు రియంబర్స్మెంట్ సమస్యలపై 'యువత పోరు' పేరుతో జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఫైర్ స్టేషన్ సెంటర్ వద్దనుండి నిరసనగా ప్రారంభమై కలెక్టర్ కార్యాలయంకు ర్యాలీగా వెళ్ళి జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హాజరయ్యారు. ఏలూరు జిల్లాపార్టీ అధ్యక్షులు దూలం

- తరువాయి 2లో..

## కూటమి ప్రభుత్వం

# విద్యాదీవెన, వసతి దీవెన ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వైసిపి యువత పోరు**






**భీమవరం,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డిపిలుపుమేరకు భీమవరం జిల్లాకలెక్టర్ కార్యాలయం దగ్గరసోమవారం యువతచేనిరసన కార్యక్రమం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయువజన విభాగం జిల్లా అధ్యక్షులు చిగురుపాటి సందీప్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద యువత పోరు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ ,సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు

- తరువాయి 2లో..

# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు డా.ముఖర్జీ

## - కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ





**భీమవరం,మేజర్‌న్యూస్:** దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సోమవారం భీమవరంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి శ్రీనివాస వర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడుశ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన భారతీయ జనసంఘ్ పార్టీయే నేడు భారతీయ జనతా పార్టీగా అవతరించిందని,ఆయన ప్రాణ త్యాగం వలనే కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా ఉందన్నారు. కాశ్మీర్ విషయంలో నాటి ప్రధాని నెహ్రూ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆర్టికల్ 370 రద్దు చేయాలని, జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక జెండా ఉండటాన్నినిరసిస్తూఆయనగళమెత్తారని గుర్తుచేశారు .కాశ్మీర్‌కు వెళ్ళిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం రాష్ట్ర సరిహద్దులోనే అక్రమంగా అరెస్టు చేయగా, అనుమానాస్పదంగా మృతి చెందారని ఆవేదనవ్యక్తంచేశారు. ఆయన మరణంపై విచారణకు సైతం అప్పటి నెహ్రూ ప్రభుత్వం ఒప్పుకోలేదని విమర్శించారు.

- తరువాయి 2లో..

# విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లు

## - 13 మందికి రూ.4.68 లక్షల విలువైనవి అందజేత





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఐ.టి.ఐ.,పాలిటెక్నిక్, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుతున్న 13 మంది విభిన్న ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ల్యాప్ టాప్ లను పంపిణీచేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆద్వర్యంలో రూ. 4.68 లక్షల విలువైన ల్యాప్ టాప్ లను జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ చదువులో లాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. రెగ్యులర్ అర్హత కలిగిన విభిన్న ప్రతిభా వంతులైన విద్యార్థినీ విద్యార్థుల కు ప్రభుత్వం ఉచితంగా ల్యాప్ టాప్‌లు అందించి వారి విద్యకు దోహద పడుతుందన్నారు. దృష్టిలోపం,బధిరులు, చలన వైకల్యముకల విద్యార్థినీ,విద్యార్థులకు వీటిని అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లారెవిన్యూఅధికారి వి.విశ్వేశ్వర రావు, విభిన్న ప్రతిబావంతుల శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఇళ్ళ స్థలాల్లో పోలీస్ స్టేషన్ నిర్మాణం వద్దు

**- రెవెన్యూ అధికారులు మాకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం**
**- తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారుల రిలే దీక్షలు**



**మండవల్లి,మేజర్‌న్యూస్ :** మండవల్లి శివారు తరుగుమూల ఇందిరమ్మ ఇళ్ళ కాలనీ స్థలాల్లోని కామన్ స్థలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణం చేయొద్దని మా స్థలాలు మెరక చేయించి ప్రభుత్వమేఇళ్ళు నిర్మాణం చేయాలని, మాకు అన్యాయం చేయవద్దు అంటూ సిపిఎం,తరుగుమూల ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇళ్ళ లబ్ధిదారులు మండవల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు కార్యక్రమాన్ని నిర్వహించారు.మా స్థలాల్లో పోలీస్ స్టేషన్ నిర్మాణం ఆపాలని, మా స్థలాలు పూడిక చేసి ప్రభుత్వమే ఇళ్ళు నిర్మాణం చేయాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 2006లో అప్పటి ప్రభుత్వం ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు పేరుతో 131 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేశారని గుర్తు చేశారు.లబ్ధిదారుల అవసరార్థం బడి,గుడి, కమ్యూనిటీ హాల్, అంగన్వాడి ఏర్పాటు చేసుకునే విధంగా 40 సెంట్లు కామన్ స్థలం కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. ఇప్పుడు అదే స్థలాలలో లబ్ధిదారుల అవసరార్థం ఏర్పాటుచేసిన కామన్ సైట్‌లో పోలీస్ స్టేషన్ నిర్మించేందుకు పంచాయతీ గుట్టు చప్పుడు కాకుండా తీర్మానం చేసిందని, రెవెన్యూ అధికారులు అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడం దారుణమని విమర్శించారు.

పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం జరుగుతుందని, పేదలకు సిపిఎం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బుద్ధుల రాముడు కోట జయ, ముక్కు అలివేలు మంగమ్మ, చిగురుపాటి చింతామణి, అవనిగడ్డ వెంకటేశ్వరమ్మ, మాణిక్యం, పద్మ, మరీదు కనకదుర్గ, ఎన్.బుజ్జమ్మ, కసిరెడ్డి ప్రసన్న, జి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త భారత్ అభియాన్‌పై అవగాహన




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏలూరు జిల్లా ఈగల్ టీం వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వాడకము వలన వచ్చు అనర్ధాలపై అవగాహనా కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహనా కార్యక్రమములో ఇంటర్ కళాశాల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి యోహాన్ మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకం వలన యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతందని పేర్కొన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.గిరిబాబు మాట్లాడుతూ మత్తు పదార్థముల వాడకం వలన జరిగే అనర్దాలపై విద్యార్థులు అవగాహనా పెంచుకోవాలన్నారు.జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాంకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నషా ముక్త భారత్ సాధన కొరకు సామాజిక మాధ్యమములలో ప్రచారం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈగల్ టీం ఎస్.ఐ.ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకంపై ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1972,మాదక ద్రవ్య వినియోగుల కౌన్సిలింగ్ కొరకు టోల్ ఫ్రీనెంబర్14446 సంప్రదించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మంజులత,ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, కే. అజయ్ కుమార్, పొలిటికల్ సైన్సు అధ్యాపకులు టివి దుర్గా ప్రసాద్,ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ సూర్యచక్ర,ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాలల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# మీడియాపై అక్రమ కేసులు నిలిపివేయాలి

## - భీమవరం మీడియా క్లబ్ డిమాండ్





**భీమవరం,మేజర్‌న్యూస్ :** మీడియాపై అసత్య ఆరోపణలతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ భీమవరం మీడియా క్లబ్, స్థానిక మీడియా ప్రతినిధులు సోమవారం అదనపు ఎస్పీ భీమారావును కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి,ప్రభుత్వ కార్యకలాపాలను ప్రజలకు చేరవేస్తున్న మీడియా ప్రతినిధులపై విచారణ లేకుండా కేసులు నమోదు చేయడం గానీ, వేధింపులకు గురిచేయడం గానీ ప్రాథమిక హక్కులను కుదించే చర్యలుగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు.మీడియా ప్రతినిధులపై ఎలాంటి ఆరోపణలు వచ్చినా ముందుగా భీమవరం మీడియా క్లబ్‌కు తెలియజేయాలని, తద్వారా సంఘ సభ్యులు నిజనిర్ధారణ జరిపి పోలీసులకు సహకరిస్తామని క్లబ్ సభ్యులు స్పష్టంచేశారు.అనంతరం మీడియా క్లబ్,స్థానిక మీడియా ప్రతినిధులతో కలిసి అడిషనల్ ఎస్పీకి వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందించినవారిలో క్లబ్ సభ్యులు ఎన్.తాతారావు,నిమ్మల ఆదినారాయణ, గెడ్డం ప్రసన్నకుమార్,మీడియా ప్రతినిధులు తిరుమల ప్రసాద్, జి.శ్రీనివాస్, సాగర్, పడమటి కృష్ణ తదితరులు ఉన్నారు.

# యువతకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

**మొదటిపేజి తరువాయి**

నాగేశ్వరరావు,జిల్లా పరిశీలకులు,ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ మామిళ్ళపల్లి జయ ప్రకాష్ (జేపీ),ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్ యాదవ్,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో యువకులు ర్యాలీగా వచ్చి యువతకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా యువతను, విద్యార్థులను మోసం చేసిందని పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలోజిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్తలు పుప్పాల వాసుబాబు,కంభం విజయ రాజు,మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ముఖ్య నాయకులు,పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం విద్యాదీవెన, వసతి దీవెన ఇవ్వాలి

**మొదటిపేజి తరువాయి**

పెంద్ర వీరన్న, పట్టణ అధ్యక్షులు గాదరాజు రామరాజు పాల్గొన్నారు.పెంద్ర వీరన్న మాట్లాడుతూ విద్యాదీవెన,వసతి దీవెన అందక,చదువుకునే లక్షలాది మంది యువత తీవ్ర కష్టాలు పడుతున్నారని.పేదలకు ఉన్నత చదువులు సాకారం కావాలన్న సమున్నత లక్ష్యంతో ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు ఈ ప్రభత్వంనిధులు మంజూరు చేయడం లేదని అన్నారు. యువజన విభాగం అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వల్ల యువతి, యువకులు వారి తల్లిదండ్రులు అధిక వడ్డీలకు అప్పులు చేసి మరీ ఫీజులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందిని. ఆ అప్పులు తీర్చడానికి అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు.త్వరలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే మరింత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాదిరాజు రామరాజు, కోడె యుగంధర్, కార్యదర్శి బలం శ్రీను, రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ సునీల్ వర్మ, జాయింట్ సెక్రటరీ రాజేశేఖర రెడ్డి, మానుకొండ ప్రదీప్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సూర్య, స్టూడెంట్ వింగ్ సెక్రటరీ రాహుల్, చందు, స్టూడెంట్ వింగ్ జిల్లా అధ్యక్షులు అభి వైఎస్సార్ సిపి యువజన విభాగం సభ్యులు, జిల్లా అన్ని నియోజకవర్గాల్లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు, నర్సాపురం చినిమిల్లి చంద్రశేఖర్(చందు), తాడేపల్లిగూడెం కోడె సత్య శ్రీనివాసరావు, ఉండి డొక్కు వెంకట సుబ్రహ్మణ్యం,ఆచంట గొట్టుముక్కల సునీల్ వర్మ, తణుకు కోటపల్లి చరణ్ కుమార్, తదితర రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు డా.ముఖర్జీ

**మొదటిపేజి తరువాయి**

ఆర్టికల్ 370 రద్దు చేయాలనే ఆయన డిమాండ్‌ను మోడీ ప్రభుత్వం నెరవేర్చిందని శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు.శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తితో, ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి సాయి దుర్గరాజు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, భీమవరం పట్టణ తూర్పు,పడమర విభాగాల అధ్యక్షులు అడబాల శివ, వలిశెట్టి ప్రసాద్, మోహిద్దీన్ రాజు, శనగవరపు గోవర్ధన్, రమాదేవి, కొప్పర్తి విజయ్ కుమార్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**-రాయలంలోఘనంగాముఖర్జీవర్ధంతి-**రాయలంలోని గ్రామంలో డాక్టర్‌శ్యామా ప్రసాద్‌ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొని శ్యామా ప్రసాద్ ముఖర్జీ విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో భీమవరం అసెంబ్లీ కన్వీనర్ కాగిత సురేంద్ర, మాజీ సర్పంచ్ రామచంద్రరావు (అబ్బులు),పత్తిహరి ఆలమూరు, మల్లికార్జున మురళీకృష్ణ, అడబాల శివ, ఒబిలిశెట్టి ప్రసాద్, పీతాని వెంకటేశ్వరరావు, రమాదేవి కొప్పర్తి విజయ్ కుమార్, దొడ్డిపట్ల శ్రీను, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఓడూరు పాఠశాల వద్ద నిరసన ప్రదర్శన

## - తహసీల్దార్‌కు వినతి పత్రం



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** మండలంలో ఒకపాఠశాలనుండి మరో పాఠశాలకు విద్యార్థుల విలీనం పట్లవారం రోజులుగా పెనుమంట్ర ఎల్.ఈ.పాఠశాల వద్ద పేరెంట్స్ ఆందోళన సాగుతున్న నేపథ్యంలో ఓడూరు యుపిపాఠశాల పేరెంట్స్‌సోమవారంఇదేసమస్య పరిష్కరించాలని కోరుతూ ఆందోళన బాటపట్టారు. ఓడూరు గ్రామంలో స్థానికులు, తల్లిదండ్రులు కథనం ప్రకారం ఇక్కడి యుపిపాఠశాలలో 6,7,8 తరగతులకు చెందిన43మంది విద్యార్థులను విలీనంపేరుతో ప్రక్క గ్రామం అయిన నెలమూరు జెడ్పి ఉన్నత పాఠశాలకు తరలించడం తగదని అన్నారు. ఓడూరునుండి నెలమూరుహై స్కూల్‌కు సుమారు మూడు కిలోమీటర్లు దూరం ఉంటుందని ,వారు వాపోయారు.

ఓడూరు యు.పి.పాఠశాల నుండి నెలమూరు జడ్పి హైస్కూల్‌కు6నుండి8 తరగతులు చదువు తున్న 43మంది విద్యార్థుల తరలింపుని రద్దు చేయాలని కోరుతూ పెనుమంట్ర తహసీల్దార్ వై.రవికుమార్ కు పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కుసుమే ప్రసాదబాబు, దళిత విజ్ఞాన సేవా సంఘం అధ్యక్షులు కాటం హేమంత్ కుమార్, నేతల సత్యనందం, మురకల వెంకటేశ్వర రావు,బద్ద చిన్నయ్య పలువురు పేరెంట్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిమాండ్లు నెరవేర్చకపోతే

# సమ్మె మరింత ఉధృతం

## – మునిసిపల్ అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** చాలి చాలని జీతాలతో బ్రతుకులు వెళ్ళాదిస్తున్నామని మునిసిపల్ అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులు తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయం నందు 60 మంది అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులు ధర్నాను చేపట్టారు. గత ఆరు నెలలుగా పైఅధికారులకు, నాయకులకు తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చిన స్పందన రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

13వేల రూపాయలు చాలి చాలని జీతంతో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు చేశామని, విపత్తు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వం ఎలాంటి కనికరం చూపించడం లేదని అన్నారు. తమకు కావాల్సిన న్యాయపరమైన డిమాండ్లు పనికి సమానవేతనం, హెచ్ఆర్సీ పాలసీ, రిటైర్మెంట్ కి 10 లక్షలు అలవెన్స్, 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి నుంచి విధులను బహిష్కరించి సమ్మెబాట పట్టినట్లు ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఔట్సోర్సింగ్ ఇంజనీరింగ్ వర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమ్మె లో మద్రిపూడి సతీష్ కుమార్, ఆవిడి కుమార్, నూకాపల్లి శేఖర్, ఎర్రాంశెట్టి నాగేశ్వరరావు, బండారు శ్రీను, అడ్డల చలపతి, ప్రత్తి రమేష్ పాల్గున్నారు.

# శ్రీ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో అడ్మిషన్ క్యాంపైన్





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి) ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి అధ్యక్షతన అధ్యాపకుల సారధ్యంలో పాలకొల్లు పరిసర ప్రాంత విద్యార్థులకు అడ్మిషన్‌ల క్యాంపైన్ నిర్వహించబడింది.ఇంటర్ పూర్తిచేసు కున్న విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరితేప్రభుత్వం నుండిఅందేవివిధ పథకాలతో పాటు,కళాశాలలోఅందించబడుతున్న కోర్సుల వివరాలు,దూర ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వంచే నడపబడుతున్న హాస్టల్ సౌకర్యాలగూర్చి వివరించారని,అదే విధంగా అద్దేపల్లి సత్య నారాయణ మూర్తి కళాశాల స్వయంప్రతిపత్తి కలిగి నోడల్ సెంటర్‌గా వ్యవహరింపబడుతుందని వివరించారు. ఈ విద్యా సంవత్సరం డ్యూయల్ మేజర్‌కోర్సులతో బియస్సీ (మ్యాథ్స్,కంప్యూటర్‌సైన్స్ ,కెమిస్ట్రీ, ఫిజిక్స్, బోటనీ ,జువాలజీ,మైక్రో బయాలజీ,బయో టెక్నాలజీ, స్టాటటిక్స్), బికాం(జనరల్),బికాం కంప్యూటర్స్ ,బిఏ (ఏకనామిక్స్ ,పొలిటికల్ సైన్స్ ,హిస్టరీ)లతో పాటు యంఏ ఏకనామిక్స్, యంకాం,యం యస్సీ (అక్వాకల్చర్),యం యస్సీ (అర్గానిక్ కెమిస్ట్రీ),యంయస్సీ (బోటనీ), వంటి కోర్సులు నిర్వహించబడుతున్నాయని అన్నారు.

ఈ అడ్మిషన్ క్యాంపైన్‌లో వైస్ ప్రిన్సిపాల్ టిశ్రీకృష్ణ,ఐక్యూఏసి కో ఆర్డినేటర్ కె భద్రాచలం,అకడమిక్ కో ఆర్డినేటర్ డావి.యామిని,తెలుగు శాఖాధిపతిడాబూసి వెంకటస్వామి,ఆంగ్లవిభాగాధిపతి యన్‌విడి దినకరన్, అధ్యాపకులు శివకృష్ణ,డా.వి విజయలక్ష్మి, వంశీ, పార్ధసారధి, మన్మధ రావు, రవికుమార్, వి.శిరీష,బి.ఆశాజ్యోతి, దశరధ్,పిశ్రీనివాస రావు, ఎస్‌శ్రీదేవి ,జిడి శ్రీనివాసరావు, రమేష్ కుమార్,చిన్ని,స్వర్ణలత ,పిజ్యోత్న, దుర్గేశ్వరి, వేణుమాధురి, హెప్సిబా, ఉమ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** గుర్తు తెలియని వాహనం ఢీకొని మోటారు సైకిల్‌పై స్వగ్రామం వస్తున్న వ్యక్తి మృతి చెందాడు.కడలి నాగార్జున(36)అనే యువకుడు వీరవాసరం మండలం నౌడూరు నుండి స్వగ్రామం పొలమూరుకు మోటార్ సైకిల్‌పై వస్తుండగా ఆదివారం రాత్రి 8గంటలకు గుర్తు తెలియని వాహనం ఢీ కొని, ఆగకుండా వెళ్ళిపోయింది.తీవ్రంగా గాయపడ్డ అతన్ని 108 వాహనంపై తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారని పెనుమంట్ర ఎస్.ఐ.కె.స్వామి సోమవారం తెలిపారు.మృతుడు నాగార్జునకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.అతని భార్య పద్మావతి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తునట్లు ఎస్.ఐ.తెలిపారు.

## గురుపౌర్ణమికి ఏకైక ఆరాధ్యుడు శ్రీ కృష్ణ భగవానుడు



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** జూలై 10వ తేదీన రాబోవు గురు పౌర్ణమి పండుగ ను పురస్కరించుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులువారి దివ్య ఆశీస్సులతో 'త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక"నూజివీడు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం పెదవేగి మండలంలోని పెదకడిమి గ్రామంలోత్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలప్రచారం జరిగింది.ఎందుకు శ్రీకృష్ణుడిని మాత్రమే జగద్గురువుగా పూజించాలో గొప్పతనం వివరించడం జరిగింది.గురువులో 'గు'ణాతీతుడు అలాగే 'రూ'పవర్జితుడు,గుణముల మలినం లేదు అలాగే రూపంలేదు కాబట్టి 'గురు' అన్నారు. ఇంకా గుండ్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువు"అని చెప్పవచ్చు. ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమిపై భగవంతుడు (శ్రీకృష్ణుడు)గా జన్మిస్తే ఆయనను గురువుఅని అంటాము. పూర్వము గురువు గుండ్రాయి లాంటి వాడు అని సామెతగా అనెడి వారు ,ఆది అంత్యము లేని గుండ్రాయి కి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ అద్యక్షులు, అరుణ్ కుమార్,సభ్యులు కోటేశ్వరరావు, శ్రీకాంత్,రామాంజనేయులు,అశోక్,మోహన్ కుమార్, నరసింహా, వంశీలు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకలు



**ఇరగవరం,మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపాడులో సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు.

కొండపల్లి మురళీకృష్ణ నిర్మితమైన ఈ సాయిబాబా మందిరంఎంతో ప్రసిద్ధి గాంచినదని భక్తులు చెప్పారు. ప్రతి సంవత్సరం వర్షకోత్సవవేడుకలు నిర్వహించి అన్నప్రసాదం నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్యామ ప్రసాద్ ఆశయాల సాధనకు కృషి చేయాలి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా తాడేపల్లిగూడెం భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో సోమవారం నివాళి కార్యక్రమం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ సభలో భారతీయ జనతాపార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట భీమశంకరరావు(తాతాజీ)మాట్లాడుతూ నెహ్రూ మంత్రివర్గంలో పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ నెహ్రూ విధానాలు వ్యతిరేకిస్తూ పదవికి రాజీనామా చేసి దేశంలో ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఓకే జెండా ఉండాలని, కాశ్మీర్ కు ప్రత్యేక రాజ్యాంగం ప్రత్యేక జెండా ప్రత్యేక చట్టం ఉండరాదని ఆయన జనసంఘ్ భారతీయ జనసంఘ్ ను స్థాపించారన్నారు. దేశ సమైక్యత కోసం పోరాటం చేసి కాశ్మీర్ సందర్శించి జాతీయ పతాకం ఆవిష్కరించేందుకు వెళ్లిన శ్యామ ప్రసాద్ ముఖర్జీని నెహ్రూ ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో ఉంచిందన్నారు. తదుపరి అనుమానాస్పద స్థితిలో శ్యామ ప్రసాద్ మృతి చెందారని పేర్కొన్నారు. అయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీర రాఘవులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కంచుమర్తి నాగేశ్వరరావు, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయినం బాలకృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ పలువురు వక్తలు శ్యాం ప్రసాద్ చేసిన సేవలను కొనియాడారు. జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి నగేష్, కో-కన్వీనర్ రామగాని సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి నగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిట్యాల రాంబాబు, గరగ ప్రసాద్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, బిజెపి పట్టణ కార్యర్శులు తుమరాడ చిన్నా, కసిరెడ్డి నాగదుర్గ, ఎస్‌వి రంగారావు, ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి సత్యనారాయణ, వెంకటలక్ష్మి, గోక మహాలక్ష్మి, కోశాధికారి యర్నాల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫధకాలపై అవగాహన



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** మండలంలోని బర్రింకలపాడులో ధర్తీ ఆబాజనభాగిదారి అభియాన్ పీఎం-జన్మన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామంలో సమావేశం తాటియకుల గూడెం పంచాయతీ సర్పంచ్ వనమా రాంబాబు ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించిన గ్రామ ప్రజలు వివిధ పథకాల వివరాలు తెలుసుకొని లబ్ధి పొందేందుకు దరఖాస్తులు సమర్పించారు. ప్రత్యేకంగా పిఎంజెజెబివై,పీఎం ఎస్బి వై పథకాల ప్రాముఖ్యతను అధికారులు గ్రామస్థులకు వివరించగా ప్రజల్లో ఆసక్తి పెరిగి అనేక మంది బీమా ప్రయోజనల కొరకు దరఖాస్తులు ఇచ్చినట్లు ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్ తెలిపారు. అలాగే టిబి మరియు సికిల్ సెల్ వ్యాధుల స్క్రీనింగ్ కొరకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి కే గంగాధర్, ఏపీఓ జాన్ వెస్లీ, వెలుగు ఏపీఎం ఝాన్సీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ దేవమ్మ, జీలుగుమిల్లికార్యదర్శిఅశోక్ ఇతరశాఖల అధికారులు,గ్రామ పెద్దలు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి

**- తల్లి చనిపోయిన బాలునికి ఆసరాగా 3ఎఫ్ ఇండస్ట్రీస్‌చే బాలుడి దత్తత**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఎమ్మెల్యే కార్యాలయం నందు స్థానిక తాడేపల్లి గూడెంకు చెందిన జగదీష్ వారి కుటుంబంలో తల్లి దండ్రులు మరియు జగదీష్ భార్య అనారోగ్యం కారణాలతో మరణించడం వలన బాలునుని చదువు నిమిత్తం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ వద్దకు సోమవారం వచ్చి వారి కష్టం తెలియజేశారు. తక్షణ సాయం కింద కొంత డబ్బును అందజేసి అనంతరం 3ఎఫ్ ఇండస్ట్రీస్ వారిచేవారి ఫౌండేషన్‌లో పైచదువుల వరకు విద్య అభ్యాసం హాస్టల్ వసతి కల్పించేలాగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లాబాబి, పైబోయిన వెంకటరామయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ బైనపాలెపు ముఖేష్,చాపల రమేష్, మద్దాల మణికుమార్, తమాటపు రాము,ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాస శివరాత్రి సందర్భంగా శివయ్యకు అభిషేకాలు





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి ఉపాలయమైన శేషాచలకొండపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయం లో సోమవారం ఉదయం మాస శివరాత్రి సందర్భంగా మహాన్యాస పూర్విక ఏకాదశి రుద్రాభిషేకము ఆర్జిత సేవ అర్చకులు ఘనముగా నిర్వహించారు.ఆలయ పూజారి స్వామి క్షేత్ర విశిష్టత గురించి ఇలా తెలిపారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ కొండ మల్లేశ్వర స్వామి వారు ద్వారకా తిరుమల క్షేత్రమునకు క్షేత్ర పాలకులుగా ఉన్నారు.శివ కేశవులు, ఆదిశేషనకు వరమిచ్చిన విధమున పరమశివుడు ఫణాగ్ర భాగమున శిఖరము భ్రమరాంబ సన్నిహితుడుగా మల్లేశ్వరస్వామి గా తెలిసిన ఈ స్థలం పురాణ ప్రసిద్ధమైన పురాతన దేవాలయం అట్టి ఈ దేవాలయము నందు ప్రతినెల మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించబడుతున్నది. అలాగే ప్రతి నెల ఆరుద్ర నక్షత్రం రోజున శ్రీ స్వామివారి కళ్యాణము జరుగును.భక్తులు నిర్ణీత రుసుము చెల్లించి పాల్గొనవచ్చునన్ని ఆయన తెలిపారు.అలాగే ఆరుద్ర నక్షత్రం రోజున కళ్యాణం జరిపించిన భక్తులకు కండువా, రవిక,ఒక పులిహార ప్రసాదం ఇవ్వబడును అని ఆయన వివరించారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షులు 'పల్లా'కు మాజీ మంత్రి ఆళ్ళనాని పరామర్శ



**విశాఖపట్టణం/ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు,గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసు తండ్రి పల్లా సింహాచలం ఇటీవల స్వర్గస్తులవడంతో పల్లా సింహాచలం చిత్రపటానికి నివాళులర్పించిన రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని. అనంతరం పల్లా శ్రీనివాసుని పరామర్శించారు.

# 25,26 తేదీలలో గిరిజన గ్రామాల్లో గ్రామసభలు



**కుక్కునూర్,మేజర్‌న్యూస్:** మండలంలోని కోమట్ల గూడెం అరవపల్లి గిరిజన గ్రామాల్లో ఈనెల 25,26 రెండు రోజులు గిరిజనుల అభివృద్ధికి' జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ 'అనే గ్రామసభలు నిర్వహించడంజరుగుతుందనిఎంపీడీవో నరసింహా రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామ సభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు గిరిజనులకు సక్రమంగా అందుతున్నాయా ఇంకా ఎవరైనా పథకాలు నోచుకోలేని వారు ఉన్నారా పథకాలన్నీ సద్వినియోగం చేసుకుంటున్నారా అనే విషయాలపై ఈ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని అందుకు మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు అందరూ హాజరు కావడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గిరిజనులు వినియోగించుకోవాలని కోరారు.

# నేడు వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఈనెల 24వ తేదీ ఏలూరు 1వ పట్టణం లో గల వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ మార్పిడి నిమిత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎమ్.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో గల చిరంజీవి బస్‌స్టాండ్ ఏరియా,మార్వాడి గుడి,దక్షిణపు వీధి,మార్కండేయ స్వామిగుడి,రాజగారి మేడ, దొంగలమండపం రోడ్, పాలతూము సెంటర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కనుక వినియోగదారులు సహకరించాలని అంబేద్కర్ కోరారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న విప్ నాయకర్, బిజెపి నేతలు



**తిరుపతి/నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ బిజెపి ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ శ్రీదేవి బిజెపి నాయకులతో కలిసి సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి,జనసేన నాయకులు పాల్గొన్నారు.

# బిసిల అభివృద్ధికి కృషి - నియోజకవర్గంలో పనులపై దృష్టి

## విప్ 'బొలిశెట్టి'



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో బీసీలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తోందనీ బి.సిలకు పెద్దపీట వేస్తుందని బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల వసతులు, బి.సిల విద్యాభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేసేందుకై నియోజకవర్గంలో బి.సి హాస్టల్ నిర్మాణంకు ఉన్నతస్థాయిఅధికారులతో బొలిశెట్టి శ్రీనివాస్ నేడు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈసందర్భంగా క్యాంప్ కార్యాలయంలో వివిధ అధికారులతో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సమావేశం అయ్యారు.నియోజవర్గ అభివృద్ధి శరవేగంగా జరగాలని హై స్కూల్ గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్ నిర్మాణం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం,ఇండోర్ స్టేడియం నిర్మాణంతో పాటు తాడేపల్లిగూడెంకి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు వేగవంతం చేయాలని, స్థానిక ఎమ్మెల్యే కోరారు. విద్యాభివృద్ధి కొరకు నియోజకవర్గంలో సరైన జూనియర్ కళాశాలఅందుబాటులో లేదని జూనియర్ కాలేజ్ కు సంబంధించి స్థల సేకరణ చేయాలని ఆర్డీవో ఒక సూచించారు. బీసీ స్కూలు హాస్టల్ ప్రైవేటు భవనాలలో కొనసాగడంతో వారికి శాశ్వత భవనం నిర్మించే విధంగా స్థల సేకరణ చేయాలని ఆర్డీవో మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ సునీల్,పెంటపాడుతాసిల్దార్‌కు ఆయన సూచించారు. చరిత్రలో లేని విధంగా సంవత్సరం కాలంలో అభివృద్ధి వేగవంతం అయిందని, మరింత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మన నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆయన చెప్పారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** భారతీయ జనసంఘ వ్యవస్థాప అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదానం దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పాలకొల్లు పట్టణంలో పలు శక్తి కేంద్రాల్లో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులుఅర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లి నరసింహమూర్తి ,పట్టణ అధ్యక్షులు కొల్లికొండ ప్రసాద్ ,జక్కంపూడి కుమార్, సీనియర్ నాయకులు ,ఎస్‌టిపి రఘుబాబు మచిలీపట్నం జిల్లా ఇన్చార్జి ఉన్మట్ల కబర్ది ,కె.వి కృష్ణ వర్మ ,గవర పవన్ , మల్లవోలు సురేష్ బొక్కనరసింహమూర్తి,చెరుకూరిశ్రీనివాస్,యినుకొండ శేషాద్రి, చందాని లక్ష్మీ నారాయణ,నాలం బాబి ,వేరుకొండ దుర్గా ప్రసాద్ ,ఉమా శ్రీనివాస్ ,కాయల్ కిషోర్,తెలనాకుల కిషోర్ , అవేంజైన్, పసుపులేటి నందబాబుతదితరనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ మాస్టారై తరగతి గదిలో పాఠాలు భోధన



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** విలీనం చేసిన మెయిన్ పాఠశాల దూరంగా ఉండడం వల్ల అంత దూరం వెళ్లలేక, పూర్వ పాఠశాలలోనే ఉండిపోయిన విద్యార్థులకు సాక్షాత్తు ఆగ్రామ సర్పంచ్ తరగతి గదిలోపాఠాలు భోధిస్తున్నారు. సోమవారం పెనుమంట్ర మండల కేంద్రం లోని స్థానిక లూథరన్ చర్చ్ సమీపంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక ఎల్ఈ పాఠశాలని ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం చేపట్టిన ఫౌండేషన్ స్కూల్ విధానంలో ఈ పాఠశాలలో 1,2 తరగతులుమాత్రమే ఉంచి, మిగిలిన 3,4,5 తరగతులకు చెందిన 25 మందివిద్యార్థులను ఊరి చెరువుని అనుకొని ఉన్న మెయిన్ పాఠశాలలో విద్యా శాఖ విలీనం చేసిన సంగతి విధితమే.అయితే, అక్కడకు వెళ్లకుండా ఎల్.ఈ.పాఠశాలలోనే ఉండిపోయిన మూడు తరగతుల పిల్లలకు ఇక్కడ ఒకే ఉపాధ్యాయిని ఉన్నందున, తాను పిల్లలు చెదిరి పోకుండా తరగతి గదిలో వారికి విద్యా బుద్దులు చెబుతున్నానని పెనుమంట్ర గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక అన్నారు.ఈ విలీనం సమస్య ను వెంటనే పరిష్కరించాలని జిల్లా కౌలు రైతు సంఘ అధ్యక్షులు కూసపూడి సుబ్బరాజు డిమాండ్ చేశారు.



# సొంత మండలాల్లో పనిచేసే అవకాశం కల్పించాలి..

**- టిడిపి ఇన్‌చార్జ్ రామరాజుకు సచివాలయ ఉద్యోగుల వినతి**

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సొంత మండలాల్లో పని చేసుకునే అవకాశం కల్పించాలని,తక్కువ జీతాలతో వేరే మండలాల్లో జీవనం కొనసాగించటం సాధ్యం కాదని సచివాలయ ఉద్యోగులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజుకు వినతి పత్రం అందించారు. సోమవారం ఆయన నివాసానికి వెళ్లి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.

# సిపిఎం,వై.సి.పి,కుల వివక్షత నేతల సంఘీభావం






**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** మా స్కూల్ మాకు కావాలి అంటూ బ్యానర్ చేతపట్టి పెనుమంట్ర మండల పరిషత్ ప్రాథమిక (ఎల్.ఈ.)పాఠశాల విద్యార్థులు రోడ్డు ఎక్కి, నినాదాలు చేసుకుంటూ కదం తొక్కారు.విద్యార్థులకు మద్దత్తుగా గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, విద్యార్థుల పేరెంట్స్‌తో పాటు స్థానిక జెడ్పి టిసి కర్రి గౌరీ సుభాషిణి, జిల్లా కౌలు రైతు సంఘ (సి.పి.ఎం) జిల్లా అధ్యక్షులు కూసంపూడిసుబ్బరాజు,కుల వివక్ష వ్యతిరేక సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు బత్తుల విజయకుమార్, వైసిపి నాయకులు కర్రి వేణుబాబు, తాడిపర్తి ప్రసన్న కుమార్ తదితరులు సంఘీభావం తెలిపి మండల రెవిన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ వై. రవికుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

# ఏలూరు యువత పోరుకు తరలి వెళ్లిన నిరుద్యోగుల యువకులు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఏలూరులో సోమవారం వైసీపీ నిర్వహించిన యువత పోరు కార్యక్రమానికి ఆగిరిపల్లి మండల వైసీపీ అధ్యక్షులు బెజవాడ రాంబాబు ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నిరుద్యోగులు యువతకు మద్దతుగా రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, వారికి నెలల నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఎన్నికల ప్రచారంలో తెలిపారని, కకూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన, ఇప్పటివరకు నిరుద్యోగులను పట్టించుకోలేదని విమర్శించారు. సంపద సృష్టి పార్టీ నాయకులకే గాని, ప్రజలకు కాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లగాని నరసింహారావు ,జడ్పిటిసి పిన్నిబోయిన వీరబాబు, మాజీ జెసిఎస్ కన్వీనర్ నందూరు భాస్కర్ ప్రసాద్, సర్పంచులు లింగవరపు రమేష్, కందుల విక్రమ్,వేము రాజుఎంపీటీసీగుర్రం శ్రీనివాసరావు వాకా సక్కేశ్వరావు, గుండ్ల హనుమంతరావు,దాసరి రామారావు, కారుకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడిని సుసంపన్నుండి చేయాలన్నదే పి-4 సర్వే లక్ష్యం

**- ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదవారిని పి-4 సర్వే ద్వారా సంపన్నున్ని చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీమంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం కొయ్యేటిపాడులో పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. పేదవారికి ఉద్యోగ ఉపాధి ద్వారా ఆర్థిక స్తోమత కలిగిన వ్యక్తిగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పు చేసి ప్రభుత్వాన్ని నడుపుతున్నామని అన్నారు.2024 ఏప్రిల్ 2025 మార్చి వరకు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అడ్వాన్స్ తెచ్చి కూటమిని ఆర్థిక ఇబ్బందుల్లో నెట్టివేశారని అన్నారు. వచ్చే ఏడాది 2026 మార్చి ఆర్థిక వృద్ధి పెరిగి ప్రభుత్వం నడిపిస్తామని చెప్పారు.

రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు ప్రజలకు తెలపాల్సిన అవసరం మాపై ఉందని అన్నారు.ఒక్కొక్క విద్యార్థికి 90వేల రూపాయలు ఖర్చు చేస్తుందని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సూపర్ ఫైన్ సన్న బియ్యాన్ని వండడం జరుగుతుందన్నారు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర నాణ్యమైన విద్యాసామగ్రి అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రీ మునిరెడ్డి,మాజీ జెడ్పీటిసి సత్తిసాయి ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కర్రీ ఈశ్వర్ రెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు సత్తి బామిరెడ్డి,క్లస్టర్ ఇంచార్జ కర్రీ అచ్యుతరామిరెడ్డి, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి,కడలి ఏడు కొండలు, ఇందుకూరి వెంకట నరసింహరాజు,తేతలి వెంకటరామారెడ్డి మండల తాసిల్దార్ వైరవికుమార్, ఎంపీడీవో ఎమ్మెస్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ అరికట్టాలి



పిజిఆర్ఎస్‌లో వినతి

నరసాపురం,మేజర్‌న్యూస్ : పేద బలహీన వర్గాల కుటుంబాలలో పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 25 శాతం సీట్లకు ఉచిత అడ్మిషన్లు ఇవ్వాలన్న నిబంధనలు సక్రమంగా అమలు చేయకుండా విద్యార్థి తల్లిదండ్రులను ఇబ్బందులు గురిచేస్తున్న స్కూళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రుల కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ గౌర అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లలో 2009 విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఆయా స్కూల్లో సీట్లు పొందిన విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వకుండా స్కూలు చుట్టూ తల్లితండ్రులని తిప్పించుకుంటూ సీట్లు లేవు మీ సీటు క్యాన్సిల్ అయిపోయిందని చెప్తుతూ అడ్మిషన్‌నిరాకరిస్తున్నారు.సంబంధిత అధికారులు బాధ్యత తీసుకుని ఏ స్కూల్‌కి ఎన్ని సీట్లు వచ్చినాయో ఏ విద్యార్థులతో భర్తీ చేశారు. అనే విషయాలను వెలికి తీసి సీటు పొందిన విద్యార్థికి న్యాయం జరిగే విధంగా అడ్మిషన్లలో బాధ్యత తీసుకోవాలన్నారు.కొన్ని స్కూళ్లలో అడ్మిషన్ తీసుకుని ఫీజు కట్టాలని తల్లితండ్రులని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన సీటుకు ఏ రకంగా ఫీజులు కడతారని ప్రశ్నించారు.జీవో నెంబర్ 53,54 ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకన్నా అధికఫీజులువసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి అధిక ఫీజులు వసూలు చేయకుండా ఆపాలన్నారు. పుస్తకాల పేరుతో తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయటం తగదన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లు ప్రభుత్వ నిబంధనలను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 73 ఫిర్యాదులను ఆర్డీవో రాజు స్వీకరించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు యు నాగేంద్ర, బెల్లంకొండ కనకదుర్గ,సిహెచ్ రాజేష్,సందీప్,వై చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకొమ్మను తొలగించిన అధికారు...

“ సూర్య ‘ వార్తకు స్పందన




బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్: ప్రమాదభరితంగా ఉన్న చెట్టుకొమ్మను అధికారులు ఎట్టకేలకు తొలగించారు. చెట్టు కొమ్మ రోడ్డుకి అడ్డుగా ఉండి ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేంతవరకు కనపడక పోవడంతో భయభ్రాంతులకు గురయ్యారు. “ప్రమాద మలుపులో చెట్టుకొమ్మ అడ్డుగా ఉన్న పట్టించుకోరా “అనేవార్త సూర్య పత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విజితమే. ఈవార్తకు స్పందించిన అధికారులు తుప్పలను తొలగించారు.ప్రయాణికులకువాహనాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్నాయి.ప్రజల సమస్యలను పరిష్కరించిన సూర్య పత్రికకుపలువురు అభినందనలు తెలియజేశారు

## మున్సిపల్ ఉద్యోగుల సమ్మె ప్రారంభం




నరసాపురం, మేజర్‌న్యూస్ :మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ జేఏసీ సూచనలు మేరకు సమ్మె ప్రారంభించారు. సోమవారం నుండి విధులకు హాజరుకాకుండా కేవలం అత్యవసర సర్వీసులైన, నీటి విడుదల, వీధిలైట్లు పనులు మాత్రమే చేస్తామని ఉద్యోగులు తెలిపారు.ఈసందర్భంగా ఆర్డీవో దాసిరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో కోటిపల్లి కాశి రత్నం, సత్యనారాయణ. ఫణివాటర్ సప్లై, స్ట్రీట్ లైటింగ్ కంప్యూటర్ ఆపరేటర్స్, ఆఫీస్ ఎలక్ట్రీషియన్లు, ఆఫీస్ అటెండర్లు, వర్క్ ఇన్స్పెక్టర్, పార్కువర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పదవి ఎవరికి ?



పొట్నూరి శ్రీనివాసరావు



మీసాల రామచంద్రరావు

పాలకొల్లు,మేజర్‌న్యూస్:పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీక్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పదవికి తెలుగుదేశం పార్టీలో ఇరువురుపోటీ పడుతున్నారు. మీసాల రామచంద్రరావు, పొట్నూరి శ్రీనివాసరావు మధ్యపోటీ నెలకొంది,నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు మొదలైన నేటికీ పదవులు భర్తీ కాకపోవడం తెలుగుదేశంపార్టీకి తల నొప్పిగా మారింది. పాలకమండలి లేకపోవడంతో అభివృద్ధి సలహా సంప్రదింపులకు దేవస్థానంలో భర్తీ ప్రక్రియ త్వరితగతం చేయాలని పలువురు శ్రేణులు కోరుతున్నారు.

## గ్రామ స్థాయిలో బూత్ కమిటీలు పూర్తిచేయాలి



కైకలూరు,మేజర్‌న్యూస్:కైకలూరు నియోజకవర్గ రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆదేశానుసారం తెలుగుదేశంపార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అధ్యక్షతన తెలుగుదేశంపార్టీ సమస్థాగత ఎన్నికలకు నియోజకవర్గ రెగ్యులర్‌అబ్జర్వర్‌మెంటే పార్థసారథి, నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ కోలా నాగేశ్వరరావు (రాష్ట్ర సెక్రటరీ) సమక్షంలో 4మండలాల సమస్థా గత ఎన్నికల గురించి చర్చించి గ్రామస్థాయిలో క్లస్టర్ యూనిట్ బూత్ మరియు గ్రామ కమిటీలు ఈనెల 28వ తారీకులోగ పూర్తి చేయాలని తీర్మానించటం జరిగినదని తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్షన్ అబ్జర్వర్ పెద్దిబోయినవాణి, శివప్రసాద్, జగ్గవరపు ముత్తరెడ్డి, మమ్మిలపల్లి పార్థసారథి , పెనుమర్తి రామ్ కుమారు, సూర్యచంద్రరావు, కో కన్వీనర్ కొడాలి వినోద్, కమ్మిలి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన - తొలి అడుగులో విప్ నాయకర్,కొల్లు



అమరావతి,నర్సాపురం,మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై సోమవారం అమరావతిలో సుపరి పాలన, తొలి అడుగు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లు పాల్గొన్నారు. నరసాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్,రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల చైర్మన్ కొల్లు పెద్దిరాజు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి



పాలకొల్లు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర టి.బి.ముక్తి భారత్ కన్సల్టెంట్. లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను రాష్ట్ర టిబి ముక్తి భారత్ కన్సల్టెంట్ టి. నీరజ సందర్శించి పిహెచ్‌సిలో టి.బి పరీక్షలు చేయు ల్యాబ్ ను. ప్రసవ గదిని. ఇంజక్షన్లు ఇచ్చు గదిని పరిశీలించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. రెండు వారాలకు మించి దగ్గు. దగ్గుతోపాటు తేమడ పడుట. సాయంత్రం వేళ జ్వరం వచ్చుట. బరువు తగ్గుట. ఆకలి మందగించుట తదితర లక్షణాలు ఉంటే వెంటనే ఏఎన్ఎం.ఆశ కార్యకర్తను సంప్రదించి తెమడ పరీక్ష చేయించుకోవాలని. దాని ద్వారా వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలకు మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని. వీటితో పాటు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున పోషకాహారం నిమిత్తం 6వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.వ్యాధిగ్రస్తుల దగ్గు వచ్చినప్పుడు తెమడ ఎక్కడపడితే అక్కడ వేయరాదని దాని వలన ఇతరులకు వ్యాధి సోకే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. నవ్య జీవన్. స్టేట్ మైక్రో బయాలజిస్ట్ కె.సందీప్ .ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి. ఎలిజిబెత్. సూపర్వైజర్ ఎస్. కె. అమలేశ్వరరావు. ఫార్మసిస్ట్ పివి స్వామి.సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు. ఎస్ టి ఎస్ కే సత్తిబాబు.ల్యాబ్ టెక్నీషియన్లు కే. వరప్రసాద్. సిహెచ్ ప్రసాద్.బి. లక్ష్మీనారాయణ. స్టాఫ్ నర్సులు సౌజన్య. ప్రియాంక.టి హరిబాబు పాల్గొన్నారు,

## నేడు కాకుల ఇల్లిందలపర్రులో ఉచిత వైద్య శిబిరం

ఇరగవరం,మేజర్‌న్యూస్ : ఈనెల 24న కాకుల ఇల్లిందలపర్రులో ఉచితవైద్యశిబిరంఏర్పాటు చేయనున్నట్లు టి.డి.పి నాయకులు బొల్లెంపల్లి వెంకటేశ్వరరావు చెప్పారు. ఇల్లిందల పర్రు పంచాయతీ కార్యాలయం నందు జరుగుతుందని చెప్పారు. ఈశిబిరంలోజనరల్ మెడిసిన్,స్త్రీల వ్యాధులు,ప్రసూతి వైద్య సేవలు,చిన్నపిల్లలు వ్యాధులు,కంటి వైద్యం మొదలగు వైద్యసేవలు నిర్వహిస్తారని చెప్పారు. ఉదయం 9గంటలనుండి 1గంటవరకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణి చేస్తారని చెప్పారు.

## రాయల్ క్లబ్‌ఉపాధ్యక్షులుగా పోలిశెట్టి



నర్సాపురం,మేజర్‌న్యూస్: రాయల్ క్లబ్ ఉపాధ్యక్షులుగా మండలంలోని కొప్పర్రు గ్రామానికి చెందిన పోలిశెట్టి గణేశ్వర రావు ఎన్నికయ్యారు.ఆదివారం స్థానికతెలగాకళ్యాణ మండపం లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు.ఈ సందర్భంగా గణేశ్వర రావును పలువురు అభినందించారు.

## 150 మంది పెయింటింగ్ కార్మికులు ఏఐటీయుసీలో చేరిక



ఏలూరు,మేజర్‌న్యూస్ : పట్టణంలో పనిచేస్తున్న పెయింటింగు కార్మికులు, ఆర్టిస్టులు సుమారు 150 మంది ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ఆర్ఆర్‌పేటస్ఫూర్తిభవనంలో పెయింటింగ్ కార్మికుల యూనియన్ సభ జరిగింది.ఈ సభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,జిల్లా నాయకులు పల్లెం కిషోర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ మారిన పరిస్థితులలో పెయింటింగ్ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్మాణ మెటీరియల్ ధరలు పెరగడం వలన,పనులు మందగించాయన్నారు.దానితో కార్మికులకు సరిపడా పనులు దొరకటం లేదన్నారు. దానికి తోడు జూట్ మిల్ వంటి పరిశ్రమలు మూతపడటంతో భవన నిర్మాణంలోకి అదనంగా నిరుద్యోగ కార్మికులు వచ్చి చేరారని తెలిపారు. ఈసభకు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అజిత్ కుమార్ అధ్యక్షత వహించగా,యూనియన్ కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి మహమ్మద్ జాని,నాయకులు పేదారి వంశీ తదితరులు మాట్లాడారు.

# సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజలకు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం ద్వారా పరిష్కారం కార్యక్రమంను జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ,అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఉపయోగించి ఫిర్యాదుల ప్రక్రియను పారదర్శకంగా, కాగిత రహితంగా నిర్వహించారు. ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను స్వయంగా ఎఐ బోట్‌కు అంద చేసినారు. ఫిర్యాదు దారులు నేరుగా ఎఐ బోట్‌కి తెలియచేసిన వెంటనే వారి ఫిర్యాదు వివరాలను డాక్యుమెంట్‌లోకి మార్చిన ఎఐ బోట్.ఈ మొత్తం ప్రక్రియ పూర్తిగా డిజిటల్ గా ఉంటుంది, దీనివల్ల కాగిత వినియోగం ఉండదు. ఫిర్యాదుదారులు తాము చెప్పిన విషయాలను తిరిగి వినవచ్చు, ఇది పారదర్శకతను పెంచుతుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్లు అనేక రకాలైన కొత్త పుంతలు తొక్కుతూ ప్రజలను మోసాలకు గురి చేస్తున్నట్లు దానిపై ప్రజలు అప్రమత్తతతో ఉండాలని ప్రభుత్వ పరంగా వచ్చేటటువంటి రాయితీలను గాని ఉచిత పథకాలను గురించి మీ ఎకౌంటులకు పడినదా లేదా అని చెబుతూ మీ ఫోన్‌లకు ఫోన్ చేసి వాటి వివరాలను గురించి అడిగినట్లుగా నటిస్తూ మీ ఫోనుకు పథకం అందినట్లయితే ఒకటి నొక్కండి పథకం అందునట్లయితే రెండు నొక్కండి అని చెప్పి మీ చేత ఆ సంఖ్యలను మీ ఫోన్ లో వారు పంపించే యాప్లలో చేయమని చెప్పిన యెడల ఎవరు అటువంటి వాటికి గురికాకుండగా సంబంధిత అధికారులను గాని సెంట్రల్ సైబర్ సెల్ నెంబర్ 1930గాని తెలియచేయాలని కోరారు.సోమవారం మొత్తం 50 ఫిర్యాదులు అందాయి. వాటి గురించి ఎస్పీ,అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు ఫిర్యాది దారులతో ముఖా ముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు ఫిర్యాదులలో ఎక్కవగా భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, మోసపూరిత లావాదేవీలు సంబంధించిన సమస్యలు మొదలైనవి వచ్చాయి అని.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజల కోసం ఏలూరు శ్రీ సత్య సాయి సేవా సంస్థ సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ చేపట్టారు.

# ఆటోనగర్ అభివృద్ధికి సిపిఐ పోరాటం



**– సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా మహాసభలలో 2వసారి ఏరియా కార్యదర్శిగా ఎన్నికైన ఉప్పులూరి హేమ శంకర్‌ను ది ఏలూరు టౌన్ ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో ఏళ్లుగా ఆటోనగర్ లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై మాజీ అధ్యక్షుడు మాగంటి నాగభూషణం చేసిన అరాచకాలపై పోరాటాలను నిర్వహించిందని తెలిపారు. భవిష్యత్తులో నూతన కమిటీని ఇబ్బంది పెడుతున్న మాజీ అధ్యక్షులు మాగంటి నాగభూషణం చర్యలకు వ్యతిరేకంగా,ఆటోనగర్ అభివృద్ధి లక్ష్యంగా,అసోసియేషన్ కమిటీకి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఆటో మొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు, కార్యదర్శి అడపా సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు మహమ్మద్ సులేమాన్,ఉపాధ్యక్షులు కర్రి ఈశ్వర రావు,కమిటీ సభ్యులు షేక్ జిల్ఫీ,సిగిరెడ్డి సంజీవరావు,సయ్యద్ చోటే,చిట్యాల పూర్ణ చంద్రరావు,ది ఏలూరు కార్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు మహబూబ్ షరీఫ్,సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ తదితరులు పాల్గొన్నారు.

# పిఎం సూర్య ఘర్ యోజన సద్వినియోగం చేసుకోవాలి



**– గృహ వినియోగదారులకు నాణ్యమైన,నమ్మకం కలిగిన,చౌక విద్యుత్**

**– విద్యుత్తుశాఖ సూపర్డెంటు ఇంజనీరు పి.సాల్మన్ రాజు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక రామచంద్రారావు పేట విద్యుత్తు సౌధ సమావేశ మందిరంలో సోమవారం పాత్రికేయుల సమావేశాన్ని విద్యుత్ శాఖ సూపర్డెంటు ఇంజనీరు పి.సాల్మన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సాల్మన్ రాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన పథకంలో భాగముగా గృహ విద్యుత్ వినియోగ దారులకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ఒక గొప్ప సువర్ణఅవకాశం అని ప్రతి గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి ఒక్కరూ ఇంటిపై సోలార్ ప్యానల్స్ ను సబ్సిడీపై ఏర్పాటు చేసుకోవాలని, అన్ని జాతీయ బ్యాంకులు తక్కువ వడ్డీకే సులభ వాయిదాలలో చెల్లించేలా లోను సౌకర్యము కల్పించుచున్నారని తెలిపారు.గృహ విద్యుత్ వినియోగ దారులను ప్రోత్సహించటానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ పానెల్స్ ఏర్పాటుకు మెదట,రెండవ కిలోవాట్ కి ప్రతి కిలోవాట్ కి రూ.30 వేలు,రెండు కిలో వాట్ రూ 60 వేలు,మూడవ కిలోవాట్ కి రూ 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వటం జరుగుచున్నదని తెలిపారు. గృహ విద్యుత్ వినియోగదారులు సోలార్ పానెల్స్ ఏర్పాటు చేసుకున్న తరువాత నెలకు మూడు కిలోవాట్ ఉన్నవారు 432 యూనిట్లు గరిష్టముగా ఉత్పతి చేయవచ్చు నని,దీని వల్ల కరెంటు బిల్లు నందు సుమారు రూ.2,860 వరకు ఆదా చేసుకోనచ్చునని తెలిపారు. ఈ పథకంలో ఇప్పటివరకు 20,507 గృహ విద్యుత్ వినియోగదారులు నమోదు చేసుకున్నారని వారిలో 2108 గృహ విద్యుత్ వినియోగ దారులు 7.00మెగావాట్ల కెపాసిటీ గల సోలార్ పానెల్స్ ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు.మొట్టమొదటిగా ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ వారి ఆద్వర్యములో ద్వారకా తిరుమల గ్రామము నందు పైలట్ ప్రాజెక్ట్ క్రింద 750 కెడబ్ల్యూపి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నాయని తెలిపారు.జిల్లాకు సంబంధించి 5 మోడల్ సోలార్ విలేజ్ తీర్చి దిద్దుటకు గాను ద్వారకా తిరుమల, దుగ్గిరాల, చిననింద్రకొలను, తడికలపూడి, యర్రంపేట ఎంపిక చేయుట జరిగినది అని అన్నారు. ప్రధాన మంత్రి కుసుమ పథకంలో భాగముగా జిల్లాలో ప్రయోగాత్మకముగా రెండు వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు సంబందించిన వినియోగదారులను పెదవేగి,టి.నరసాపురం మండలముల యందు ఎంపిక చేసి వారికి సోలార్ పానెల్స్ ను ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ ను అందించటం జరిగినది అని తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో ఇఇ ఏ.రాధాకృష్ణ, డిఇ,నోడల్ అధికారి ఏ.రమాదేవి, సహాయక ఇంజనీరు ఏ.సంజయ్ కుమార్, సోలారు వెండర్లు సి.హెచ్.సతీష్ కుమార్,టెల్ టవర్ కిషోర్, యంవియస్ సోలార్ సురేష్, గ్రేస్ సోలార్ ఆనంద్, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారు

**– ఎమ్మెల్యే పులవర్తి అంజిబాబు వెల్లడి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఆధునిక యుగంలో విద్య ప్రగతి పథంలో ఉందని, ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో డిగ్రీలో ఉత్తమ ర్యాంక్ లు సాధించిన భీమవరం శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. బాలికలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని, అత్యధిక మార్కులు సాధించి దూసుకుని పోతున్నారని, కూటమి ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తుందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. డిగ్రీలో అత్యధిక మార్కులు సాధించడం గొప్ప విశేషమని, ప్రతిభ చాటిన విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్థాయిలో భీమవరం శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల 14 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని అన్నారు. అనంతరం వారికి సర్టిఫికెట్స్ అందించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ మావుళ్ళు, వబిలిశెట్టి రామకృష్ణ, మైగపుల గంగరాం, చల్లా రాము తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్‌లో ప్రతిభ చూపిన గణేష్‌కు కలెక్టర్ అభినందన



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈ నెల 16వ తేదీన ఇంగ్లాండ్ దేశం (లండన్) నుండి ఫ్రాన్స్ దేశం వరకు 34 కి.మీ. దూరం ను అట్లాంటిక్ మహా సముద్రంలో ఇంగ్లీష్ ఛానెల్ ను రిలే ప్రక్రియ పద్ధతి లో ఆరుగురి బృందంతో ఫ్రైడ్ ఆఫ్ ఇండియా ఎ టీమ్ స్విమ్మింగ్ చేస్తూ 13 గంటల 37 నిమిషాలు వ్యవధిలో విజయవంతంగా ముగించారు. అందులో భాగంగా మన ఏలూరు కి చెందిన బలగ గణేష్ కూడా ఆ బృందంలో కలిసి స్విమ్మింగ్ చేసి ప్రతిభ కనబరిచారు. అంతే కాకుండా ఇలా ఈత ఈదిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదటి పారా స్విమ్మర్ గా నిలిచి పతకం పొందిన బలగ గణేష్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు. అంతే కాకుండా బలగ గణేష్ ఏప్రిల్ 18 న శ్రీలంక నుండీ ఇండియా వరకు 28 కి.మీ దూరం ను పాక్ జలసంధి ను 10 గంటల 30 నిమషాలు వ్యవధిలో పూర్తి చేసి తెలుగు రాష్ట్రాల్లో నే మొట్ట మొదటి పారా స్మిమ్మర్ గా రికార్డు నెలకోల్పడం అభినందనీయమన్నారు. బలగ గణేష్ ను అభినందించిన వారిలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు,డిఎస్డివో బి.శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## గర్భవతి అయిన యువతి అనుమానాస్పద మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గర్భవతి అయిన వివాహిత అనుమానాస్పద మృతి చెందింది. ఈ ఘటన ఏలూరు నగరంలోని 3 టౌన్ పరిధిలోనీ శ్రీరామ్ నగర్ 9వ రోడ్డులో సోమవారం మధ్యాహ్నం జరిగింది. అపార్ట్మెంట్లో వాచ్ వుమన్‌గా పనిచేస్తున్న కాళిదాసు దేవి (30) గా మృతురాలిని గుర్తించారు. భర్తతో కలిసి జీవిస్తున్న ఆమె ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. త్రీ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలిస్తున్నారు.

# పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

పేజీ
-34,35





**– 337 అర్జీలు స్వీకారం : జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రజాఫిర్యాదులపరిష్కారవేదిక (పిజిఆర్ఎస్) వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్ధానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి స్వీకరించారు.జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు,ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్ అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 337 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ–ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు.ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

**అందిన అర్జీలలో కొన్ని –**కలిదిండి మండలం కొండంగి గ్రామానికి చెందిన దుగ్గిరాల పార్వతి.నా పంట భూమిని రీసర్వే చేశారని, కాని కొద్ది భూమిమిగిలి ఉంది, అదికూడా రీ సర్వే చేసి,హద్దులు నిర్ణయించి ఆన్లైన్ చెయ్యాలని కోరారు. ద్వారకాతిరుమల మండలం యం.నాగులపల్లి గ్రామానికి చెందిన బూసనబోయిన పెద్దిరాజు తాను నిరుపేదనని, తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామానికి చెందిన కె. బ్రహ్మారెడ్డి అర్జీనిస్తూ తన పేరున ఉన్న 70 ఏకరాలు భూమి ఇద్దరు కుమారులు తీసుకున్నారని, ఐనప్పటికీ వృద్ధాప్యంలో ఉన్న తనను చూడటం లేదని ఈ విషయంలో వృద్ధుల సంక్షేమ చట్టం కింద చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ దృక్పథంతో అర్జీల పరిష్కారం





**– ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి,ఓర్పుతో వినాలి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో సోమవారం జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు,గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసిరెడ్డి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డితో కలసి జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు సంబంధించి అర్జీలు పరిష్కారంకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రతీ అర్జీకి చక్కని పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీని ఆడిటింగు చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని నిర్ణీత సమయం లోపుగానే పరిష్కరించా లన్నారు.

**– 274 అర్జీలు – కొన్ని సమస్యలు –**భీమవరం నరసయ్య అగ్ర హారం, 5 వార్డు, పార్క్ వీధి వాస్తవ్యులు అర్జీని సమర్పిస్తూ,ఈ వీధిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు లేకపోవడం వల్ల వర్షపు నీరు రోడ్డుపై నిలిచి పోతోందని దానివల్ల దోమలు బెడద ఎక్కువగా ఉంటుందన్నారు. పలు పర్యాయాలు మున్సిపల్ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని,రోడ్డు నిర్మించి డ్రైనేజీ సదుపాయం కల్పించాలని కోరారు.అత్తిలి మండలం, ఈడూరు గ్రామానికి చెందిన ఘంటసాయిబాబు అర్జీ సమర్పిస్తూ తనకు 60 సంవత్సరాలని,షుగర్ వ్యాధి వ్యాధి వల్ల డాక్టర్లు తన ఎడమకాలి వేళ్ళు తొలగించారని, తాను తోపుడు బండిలో పండ్ల వ్యాపారం చేసుకుంటూనన్నారు. అనారోగ్యముతో నడవలేకపోతున్నానని దయచేసి తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరారు.గణపవరం మండలం చిలకంపాడు వాస్తవ్యులు బొడ్డుపల్లి దుర్గాభవాని అర్జీని సమర్పిస్తూ, నా భర్త రోడ్డు ప్రమాదంలో మరణించారని, తనకు ఒక కుమారుడు ఉన్నాడని, తనని, తన కుమారుడను భర్త కుటుంబ సభ్యులు ఇంటి నుంచి గెంటవేశారని, పెద్దల మధ్య సమస్య పెట్టిన పరిష్కారం కాలేదన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదన్నారు. నాకు, నా బిడ్డకు నా అత్త ఇంటి వద్ద నీడ కల్పించాలని కోరారు. ఉండి మండలం ఉనుదుర్రు గ్రామస్తులు, న్యాయవాది గొర్రు ముచ్చు సుందర కుమార్ అర్జీ సమర్పిస్తూ, గ్రామం ఎస్సీ పేటలో పంచాయతీ చెరువు ఉందని, దీనికి నీరు వెళ్ళు ఇరిగేషన్ కాలువ ప్రక్కన ఆర్ అండ్ రోడ్డు ఆక్రమించి మధ్యలో ఇల్లు నిర్మించుకున్నారని, ఇళ్ల నుండి వచ్చే మురుగు నీరు పైపులు చెరువుకు వెళ్లే కాలువలో పెట్టారన్నారు. దీనివల్ల చెరువు కలుషితమై పశువులు కూడా త్రాగడానికి పనికిరాకుండా పోయిందని, సుమారు 200 కుటుంబాలు ఈ చెరువు పై ద్వారా ఆధారపడి ఉన్నాయని, కావున కాలువ సర్వే చేయించి ఆక్రమణలు తొలగించి, వ్యర్థాల పైపులను కాలువలో పెట్టకుండా నిషేధించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.మొగల్తూరు మండలం కొత్తపాలెం గ్రామస్తులు చెన్ను వరలక్ష్మి అర్జీ సమర్పిస్తూ, తనకు శేరేపాలెం గ్రామంలో 42 సెంట్లు భూమి ఉందని, గ్రామ సభలో ఆన్లైన్ చేయమని ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేన్నారు.

# యువ పోరులో పాల్గొన్న యలమంచిలి యాత్



**యలమంచిలి,మేజర్ న్యూస్:** వైసీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన యువత పోరులో సోమవారం భీమవరంలో యలమంచిలి మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు నేతృత్వంలోయలమంచిలి మండల యూత్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోఇనుకొండ రవికుమార్, కోరాడశ్రీనివాస్, పోలుకొండ వెంకట్, పాలపర్తి సందీఫ్ కుమార్,కుక్కల బాలచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలలో బొర్రంపాలెం యంఆర్ సి కాలని వాసులు

**– స్వచ్ఛ సేవా చారిటబుల్ ట్రస్ట్ సహాయంతో నెరవేరిన కష్టాలు**



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా తాము పడుతున్న కష్టాలకు స్వచ్ఛ సేవా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొంత మేర ఉపశయనం కలిగిందని బొర్రంపాలెం యంఆర్‌సి కాలని వాసులు ఆనందం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే తమ కాలనీలోసుమారు 15 కుటుంబాలు వారు ఇళ్లను నిర్మించుకుని నివాసం ఉంటున్నామని,గడిచిన మూడు సంవత్సరాలుగా అక్కడే పిల్లాపాపలతో జీవిస్తున్నామనీ తమకు కనీస అవసరాలైన త్రాగు నీరు,విద్యుత్ సౌకర్యం కల్పించాలని నాయకుల దృష్టికి, అధికారులు దృష్టికి ఎన్నో పర్యాయాలు తిరిగినా తమను ఏ ఒక్కరు పట్టించుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా తమ కష్టాలను నెరవేర్చే నాయకులే కరువయ్యారని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా అయినా తమ కష్టాలు నెరవేరుతాయా అని,నాలుగు రోజులక్రితంమాజీ సర్పంచ్ పెండ్యాల మల్లిబాబు తనయుడు స్వచ్ఛ సేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత ,పారిశ్రామిక వేత్త పెండ్యాల అభిషేక బాబును కలసి కాలానిలో తాము పడుతున్న అవస్థలు ఆయన దృష్టిలో ఉంచామన్నారు. వెంటనే ఆయన సానుకూలంగా స్పందించడమే కాకుండా ఆయన ఆర్థిక సహాయంతో ప్రజల దాహార్తిని తీర్చడానికి యుద్ధ ప్రాతిపదిన మంచినీటి పైపులు వేయింవారన్నారు. పదవులకు ఆశించకుండా ప్రజలకష్ట సుఖాలపై స్పందించే నాయకుడు అభిషేక్ అని కాలనీ ప్రజలుఆయనను కొనియాడారు. కాలని వాసుల సమస్యలు పరిష్కారానికి స్పందించి తమవెంట ఉన్నబత్తులరమేష్,కొనకళ్ళ సర్వేశ్వరరావు, పల్లా రమేష్,కంభంపాటి జోగేశ్వరావు,రాజబోయిన రమేష్,గుండె పాండురంగ,గుండె చిట్టియ్య తదితరులకు వారు అభినందనలు తెలిపారు.

## పెదవేగి ఆయిల్ ఫెడ్‌ను ప్రైవేటీకరిస్తే ఊరుకోం

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,సీఐటీయూ నాయకులు హెచ్చరిక**



**పెదవేగి,మేజర్‌న్యూస్:** ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలకు నష్టం కలిగించేలా పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోం అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు జిల్లా నాయకులు హెచ్చరించారు.సోమవారం సాయంత్రం పెదవేగిలోని ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని పరిశీలించి కార్మికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫ్యాక్టరీ ముందు ఆందోళనచేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్,సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.లింగరాజు,డిఎన్‌విడి ప్రసాద్ మాట్లాడుతూ పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటుకరించి రైతులు, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేలా ప్రభుత్వం ఆలోచన చేయడం తగదన్నారు. ఫ్యాక్టరీ జోన్ పరిధిని, ఫ్యాక్టరీని ప్రైవేటు వారికి అప్పగించాలనే ప్రయత్నాలు వెంటనే విరమించుకోవాలని కోరారు. దేశంలోనే అత్యధిక ఆయిల్ పామ్ విస్తీర్ణం ఏలూరు జిల్లాలోనే ఉందన్నారు. ఆయిల్ పామ్ గెలల ధర ఆయిల్ ఫెడ్ కర్మాగారంలో వచ్చే ఆయిల్ రికవరీ శాతం(ఓఇఆర్) ప్రామాణికంగా ఉందని చెప్పారు.

## 25 నుండి ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌పై శిక్షణ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** యూనియన్ బ్యాంక్ ఏలూరు సత్రంపాడులో ఉచితంగా ఈనెల 25నుండి30 రోజులపాటు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ ఏం.ఫణి కిషోర్ సోమవారం తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నివసించే 18 నుండి 45 సంవత్సరముల లోపు ఉన్న యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. శిక్షణ సమయంలో భోజనం,హాస్టల్ వసతి పూర్తిగా ఉచితమని తెలిపారు. మరిన్ని వివరముల కోసం 94922 26574 సంప్రదించ వచ్చున్నారు.